15 AUG 2020 ENADU

## పూర్తిస్థాయిలో ప్రయోగశాల ఆధునికీకరణ: మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆరోగ్యశాఖలోని ప్రయోగశాలను కరోనా పరీక్షల నిర్వహణకోసం ఆధునికీకరిస్తామని మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన మల్లాడి అక్కడి, అధికారులతో చర్చించారు. యానాం ప్రభుత్వాసుపత్రిలో రోగులు పడుకునే మంచంపై శునకం నిద్రిస్తున్న ఫొటో శుక్రవారం సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో దీనిపై అధికారులను ఆరా తీశారు. ఆ ఫొటో ఇప్పటిది కాదని ఉద్యోగులు మల్లాడికి తెలిపారు.

**యానాం:** కరోనా వైరస్‌తో జన జీవనం పూర్తిగా అస్తవ్యస్తమైనా పుదుచ్చేరికి నిధులు కేటాయించకుండా కేంద్రం మౌనం వహించడం విచారకరమని ముఖ్యమంత్రి వి.నారాయణసామి శుక్రవారం విమర్శించారు. తమకు ఇవ్వాల్సిన జీఎస్‌టీ పరిహారం విడుదల చేయలేదన్నారు.

**యానాం:** యానాంలో మీసాల వెంకన్న ఆలయ నిర్మాణానికి ఇచ్చిన అనుమతులు, కేటాయించిన నిధుల వివరాలపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే వెలగా రాజేశ్వరరావు, యానాం బీఎస్‌పీ అధ్యక్షుడు డి.మాధవ వెంకన్న శుక్రవారం డిమాండ్ చేశారు.

**యానాం:** దీపావళి బాణసంచా విక్రయాలకోసం తాత్కాలిక దుకాణాలు ఏర్పాటు కోసం సెప్టెంబరు 4లోగా వ్యాపారులు దరఖాస్తులు చేసుకోవాలని పుదుచ్చేరి కలెక్టరు డాక్టర్ అరుణ్ శుక్రవారం తెలిపారు.

### సమష్టిగా పోరాడదాం: కిరణ్‌బేడీ

**యానాం:** పుదుచ్చేరి వ్యాప్తంగా కొవిడ్ వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి వైద్యులు, వైద్య సిబ్బంది సమర్థంగా పోరాడుతున్న వైనం అభినందనీయమని, అంతా సమష్టిగా మహమ్మారిని ఎదుర్కొందామని లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడీ శుక్రవారం పిలుపునిచ్చారు.

ANDHRA JYOTHI 15 AUG 2020

### పెరుగుతున్న గోదావరి వరద

యానాం, ఆగస్టు 14: యానాం వద్ద గోదావరి వరద పెరుగుతోంది. యానాం పుష్కర్ ఘాట్ వరదనీటితో మునిగింది. పలు ప్రాంతాలను మంత్రి మల్లాడి కృష్ణారావు, పరిపాలనాధికారి శివరాజ్‌మీనా పరిశీలించారు.

### కరోనా నియంత్రణ చర్యలపై మల్లాడి సమీక్ష

యానాం, ఆగస్టు 14: కరోనా నియంత్రణ చర్యలపై మంత్రి మల్లాడి కృష్ణారావు శుక్రవారం పరిపాలనాధికారి కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. ఆసుపత్రుల్లో వసతులు పరిశీలించారు. ల్యాబ్‌లో ఏర్పాటుచేసిన కరోనా యంత్ర పరికరాన్ని పరిశీలించారు.యానాం ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలో పొందుతున్న కరోనా బాధితుల యోగ క్షేమాలు, అందుతున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పరిపాలనాధికారి శివరాజ్‌మీనా, ఆరోగ్యశాఖ డీడీ కాశి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

SAKSHI 15 AUG 2020

### ఆలయ నిర్మాణంపై శ్వేతపత్రం విడుదల చేయాలి

యానాం: స్థానిక భూసమేత వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణ పనులకు సంబంధించి అధికారులు శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని మాజీ ఎమ్మెల్యే వెలగా రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు స్వామివారి అకౌంట్‌లో ఉన్న మొత్తం, ఖర్చులతో కూడుకున్న రికార్డులను తనిఖీ చేసి దానికి సంబంధించి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని మార్చి తోటే దేవస్థానం కమిటీ కాలపరిమితి ముగిసిపోయిందని నూతన కమిటీ ఏర్పడిన తరువాతే నిర్మాణాలు చేయాలని కోరారు. యానాం హ్యూమన్ ఫర్ సర్వీస్ అధ్యక్షుడు గుత్తుల రామారావు మాట్లాడుతూ దేవాలయం నిర్మాణానికి తాము అడ్డుకాదని లాక్‌డౌన్ ఉత్తర్వులు ఉల్లంఘించి పనులు చేస్తున్నారని, ప్రస్తుతం ఉన్న దేవస్థానం కమిటీ కాలపరిమితి ముగిసిందని ఎల్జీ ప్రకటించారన్నారు. బీఎస్పీ అధ్యక్షుడు ధూళిపూడి మాధవ వెంకన్న మాట్లాడుతూ వెంకన్న దేవాలయం భక్తులందరదీనని, ఆలయ ఆస్థులను అందరూ కాపాడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పెసల వెంకటేష్, కూనపురెడ్డి సతీష్ పాల్గొన్నారు.

### యానాం వద్ద..

యానాం: భారీ వర్షాలకు తోడు గోదావరి వరద ప్రవాహం పెరుగుతుండటంతో శుక్రవారం నుంచి యానాం వద్ద గౌతమీ గోదావరి ఉరకలెత్తుతూ, పరవళ్లు తొక్కుతూ ప్రవహిస్తోంది. వరదనీరు భారీగా వస్తుండటంతో రాజీవ్ రివర్‌బీచ్‌లోని ప్రభుత్వ టూరిజమ్‌శాఖకు చెందిన బోట్ హౌస్ వద్దకు నీరు చేరింది. వరద ప్రవాహం పెరగుతుండటంతో టైడల్‌లాకు గేట్లు సైతం ముందస్తుగా మూసివేశారు.



యానాం-ఎదుర్లంక బాలయోగి వారధి వద్ద వరద ప్రవాహం

VELUGU
15 AUG 2020

# కరోనా రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

## మంత్రి మల్లాడి





యానాం, ఆగస్టు14(వెలుగు విలేకరి): ప్రభుత్వ ఆసుపత్రులలో, ఇతర కోవిడ్,కేంద్రాలలో చికిత్స పొందుతున్న కరోనా రోగుల అవసరమైన సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించాలని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం ఉదయం పుదుచ్చేరి నుండి రోడ్డు మార్గాన రాత్రికి యానాం చేరుకున్న మంత్రి శుక్రవారం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని అనుపత్రి డాక్టర్స్, టెక్నీషియన్స్, తదితర వైద్య సిబ్బందితో కరోనా వైరస్ నివారణ కొరకు చేపట్టవలసిన పనులు ,కావలసిన పరికరాలు ,సిబ్బంది కొరత తదితర వాటిపై చర్చించారు. రోగులకు అన్ని సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్యం అందించాలన్నారు. సాధ్యమైనంతవరకు రోగులను కాకినాడ రిఫర్ చేయకుండా ఇక్కడనే వైద్యం అందించాలని సూచించారు. నిర్ధారణ పరీక్షలు చేసే ల్యాబ్, డాక్టర్స్, నర్స్ రూములను పరిశీలించారు. ఇప్పటివరకు వైరస్ నిర్ధారణ యంత్రం లేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగిందని, నిర్ధారణ యంత్రం అందుబాటులో ఉండటంతో నిర్ధారణ పరీక్షలు వేగవంతం చేసి వైరస్ నివారణకు వైద్య సిబ్బంది కృషి చేయాలన్నారు . అనంతరం వైరస్ సోకి చికిత్స పొందుతున్న రోగుల వార్డులకు వెళ్లి వారికి అందించే సదుపాయాలు వైద్యం తదితర అంశాలు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట ప్రాంతీయ పరిపాలన అధికారి శివరాజ్ మీనా, ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్ కాశి సత్యనారాయణ, ఎస్పీ భక్తవత్సలం, సిఐ శివ గణేష్ ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు పూర్తి



యానాం, ఆగస్టు14(వెలుగు విలేకరి): స్వాతంత్ర్య దినోత్సవానికి సంబంధించి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. స్వాతంత్ర సంబంధిత అధికారులతో పరిపాలనాధికారి శివరాజ్ మీనా అధ్యక్షతన పరిపాలన అధికారి కార్యాలయంలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు కరోనా వైరస్ నేపథ్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోజు రోజుకీ విజృంభిస్తున్న వైరస్ నివారణ చర్యలపై పలు అంశాలపై అధికారులతో చర్చించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ,శటకాల ప్రదర్శన ,విద్యార్థుల మార్చ్ ఫాస్ట్ లేకుండా పరిమిత సంఖ్యలో ప్రజలను అనుమతించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. అధికారులందరూ కరోనా నివారణ చర్యలు చేపట్టి నివారణకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ భక్తవత్సలం, సిఐ శివ గణేష్, తహశీల్దార్‌లు సత్యనారాయణ, జయచంద్రన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

PRAJA SAKTHI
15 AUG 2020

యానాంలో వరద ఉప్పొంగుతోంది. నది తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

ANDHRA PRABHA
15 AUG 2020

# కోవిడ్ రోగులకు మెరుగైన వైద్యం

## ..అన్ని సదుపాయాలు సమకూర్చాం

## ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు

**యానాం, ప్రభన్యూస్ :** కోవిడ్ 19 వైరస్ తో పోరాడుతున్న రోగుల కు మెరుగైన వైద్యం అందుతుందని అదేవిధంగా మంచి పౌష్టికాహారం సైతం ఇస్తుండటంతో వారంతా త్వరితగతిన ఆరోగ్యవంతులుగా డిశ్చార్జ్ అవుతున్నారని పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పేర్కొన్నారు . శుక్రవారం ఆయన యానాంలో ఏర్పాటుచేసిన కోవిడ్ ఐసోలేషన్ వార్డులను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు . ఈ సందర్భంగా జిజిహెచ్ లోని ఐసోలేషన్ వార్డులను , మెట్టకూరు ప్రభుత్వ హైస్కూల్ లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కోవిడ్ ఆసుపత్రిని , బిసి హాస్టల్ లో ఏర్పాటుచేసిన ఐసోలేషన్ వార్డులను తదితరమైన వాటిని ఆయన వైద్యబృందంతో కలిసి తనిఖీ చేశారు . ఈ సందర్భంగా కరోనా లక్షణాలు ఉన్న వారి నుంచి సేకరిస్తున్న శాంపిల్స్ ఫలితాలు ఆలస్యమవుతున్న నేపథ్యంలో ఇటీవలి పుదుచ్చేరి నుంచి అత్యవసరంగా తీసుకువచ్చిన టెస్టింగ్ మిషన్ పనితీరును ఆయన పరిశీలించారు . త్వరతగతిన శాంపిల్ ఫలితాలు వచ్చే విధంగాను అనంతరం గుర్తించిన బాధితుడ్ని తక్షణం ఆసుపత్రులకు తీసుకువెళ్లే విధంగా వైద్యసిబ్బంది కృషి చేయాలని కోరారు . ఇప్పటికే రోగులకు మంచి పౌష్టికాహారాన్ని అందిసున్నట్లు వారిలో వ్యాధినిరోధక శక్తి పెరిగేలా సంపూర్ణ ఆరోగ్యవంతులు అయ్యేలా అందరూ సమిష్టిగా కృషి చేస్తున్నట్లు చెప్పారు . తాను సైతం పిపిఇ కిట్లును ధరించి నిరంతరం పుదుచ్చేరి , యానాం ప్రాంతాల్లో అన్ని ఐసోలేషన్ వారులోనికి వెళ్లి రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడుతున్నానని వారి సమస్యలను గుర్తించి తక్షణం పరిష్కారానికి ఆదేశిస్తున్నట్లు తెలిపారు .